

# గొంగళిపురుగు

ఒకప్రక్కన రామచంద్రయ్యగారు, కొడుకు వెంకటేశ్వర్లుకు పెళ్ళిచేసి ఒకయింటివాణ్ణి చేయాలని వధువుకోసం తీరని గవేషణ జరుపుతూవుంటే, మరోప్రక్కన వెంకటేశ్వర్లు అందమైన ఆడపిల్లలకోసం, సందుగొందుల్లో రైలు స్టేషనుల్లో, కార్ల స్టాండుల్లో, ఆడపిల్లల బడుల గేటుల్లో - నిరంతర అన్వేషణ జరుపుతూ వున్నాడు.

వెంకటేశ్వర్లుని గురించి రామచంద్రయ్యగారికి ఒక నమ్మకం వుంది. వీడు శైశవంనుంచి తన సమక్షంలోనే, భయభక్తులతోటి పెరిగాడు. చాలా నిదానస్తుడు. మెత్తనివాడు. ఒకళ్ళని కన్నెత్తి చూడడు. ఒకళ్ళని పల్లెత్తుమాట అనడు. ఈ నమ్మకమే కాకుండా రామచంద్రయ్యకీ, అన్న లక్ష్మీనరసయ్యకీ కలిసి ఒక ఆశ ఏమిటంటే 'వీడి సంతానమే, తమవంశాన్ని నిలబెట్టుతుంది' అని

వాస్తవానికిది వాస్తవం కాకుండాపోదు. రామచంద్రయ్యగారికి వెంకటేశ్వర్లు ఒక్కడే కొడుకు. కూతుళ్లు మటుకు ముగ్గురుకాదు నలుగురున్నారు. ఆడపిల్లలున్నా చాలనుకోనే లక్ష్మీనరసయ్యకి పిల్లలే లేరు.

ఇప్పుడు వచ్చిన చిక్కేమిటంటే, రామచంద్రయ్యగారనుకోవడం: 'కొడుక్కి ఒక గొప్ప సంబంధం చూసి ముడిపెడదాం. తన మాట తన కొడుకు వినకపోతాడా?' అని. కాని దీనికి అనుగుణంగా వెంకటేశ్వర్లే వుంటే అతని సూత్రాల ప్రకారం, ఆశయాల తీరుగా, అసమర్థుడు, అశక్తుడు.

* * *

పార్కు రోడ్డుప్రక్క బజార్లో మూల మలుపు మీద వున్న పాడుపడ్డ పెంకుటింట్లో వున్న ఒక పదహారేళ్ళ పిల్ల-వెంకటేశ్వర్లు కళ్లకు సాక్షాత్తూ రతీదేవిలాగ, వరూధినిలాగ, రంభలాగ, కోరి వొచ్చిన అప్సరసలాగ - కనబడింది. ఆ పిల్ల దాసుడు కావటానికి, ఆమెను చూచిన క్షణంలోనే పూర్తిగా నిశ్చయించుకున్నాడు. ఎంత కృషైనా చేస్తానంటున్నాడు. ఇంకొక టేమిటంటే ఆ పిల్లకూడ వెంకటేశ్వర్లుని చూసి ఆశపడుతున్నట్లూ ప్రేమిస్తున్నట్లూ నటించటం చేత కేవలం వెంకటేశ్వర్లు నిలువునా వివశుడవటమే కాకుండా 'నిన్నువిడిచి ఈ లోకంలో జీవించలేను' అని ప్రతిజ్ఞ కట్టాడు. ఒక రాత్రి ఆ పిల్లతోటి... అయితే వెంకటేశ్వర్లుకి ఒకటి తెలవకుండా పోయింది. ఆ పిల్ల ఇటువంటి వాళ్లను ఆకర్షించటానికే, చక్కగా తయారై సాయంత్రం ఆ వాకిట్లో నిలుచుంటుందనీ, సుఖపెట్టి పీకైనంతడబ్బు పొందుతుందనీ తనూ - వాళ్ళ అమ్మవాళ్ళు భోగంవాళ్లనిన్నీ. ఇటువంటి సంగతులు ముందరగానే తెలిసే, ఆలా

సులోచన

చించకుండా కార్య సాధనకు పూనుకొనేటంత మూర్ఖుడుకాదు వెంకటేశ్వర్లు. అయినట్టు పోయి నట్టు ఆ మధురత్వానికి అలవడింతరువాత, చాటున తనకు హితుడైన వాళ్ళదగ్గర డబ్బులు తీసుకోవటాలూ, నోట్లు వ్రాసి అణా బిళ్ళలు అంటించటాలూ, మొదలైనవి చేయడానికి జంకడంలేదు.

పోతే, రహస్యం ఎప్పుడూ వెంకటేశ్వర్లు లోనూ, అతని సన్నిహితుల్లోనూ వుండదు-వెంకటేశ్వర్లు తండ్రివాళ్ళకు తెలీకపోదు, తిట్లు రాక పోవు.

* * *

తిరిగీ తిరిగీ రామచంద్రయ్యగారు ఒక సంబంధాన్ని ఏరి, కోరి తెచ్చారు. రెండు ఎకరాలన్నర సుక్షేత్రం కట్నంగా యిస్తారుట. పైగా రెండువేలు రొక్కం యిస్తారుట. ఇవేగాకుండా సైకిలు, గడియారం, ఫర్నిచరు, వెండి సామాను కూడా ఇవ్వగలరుట. పిల్ల ఆటే అందగత్తె కాదు గాని, రామచంద్రయ్యగారి కళ్ళకు 'ఫరవాలేదు' అనుపించడంతో గబుక్కున వొప్పుకున్నాడు, ఇంతకట్నం - పిల్ల అందంగా లేకపోవడం చాలే-ఆనేదాన్నికించిత్తయినా గమనించకండా.

ఒకరోజు ప్రొద్దున కదిలించి చూచాడు.

'పాలెంలో నీకు పిల్ల కుదిరిందిరా? వాళ్ళు బాగా వున్నవాళ్ళు లాగానే కనబడుతున్నారు. పిల్లను నేను స్వయంగా చూశాను. ఫరవాలేదు. బాగానే వున్నది. అయినా ఎక్కువ రూపవతిని మటుకు మనం ఏంచేసుకుంటాం గనుక. వసుధా వాళ్ళ వంశం మంచిది. ఇంక మనకు కావాల్సింది ఏముంది? చాలినంత కట్నం యిస్తారుట.

వెంకటేశ్వర్లుకూడా గబుక్కున వొప్పుకుంటే బాగుండేదేకాని, వెంకటేశ్వర్లు 'ఈ పెళ్లొకటి తన తండ్రి తలపెట్టి తన సౌఖ్యాన్ని నాశనం చేస్తున్నాడు.' అని గట్టిగా నమ్మటంచాత, వొప్పుకోలేకపోయాడు. అందుకుగాను అతను చెప్పిన కారణాలు బలంగాలేవు. పైపెచ్చు చప్పగా వున్నవి 'ఇప్పుడేం పెళ్లి? ఇప్పుడు నాకొద్దు! ఇంకో సంవత్సరం గడవాలి!'

ఈ కారణాల మూలంగా సంతృప్తిపడి రామచంద్రియ్యగారు సంబంధాన్ని ఒదులుకోటానికి 'తన కొడుకు వెంకటేశ్వర్లుకు ఇంకా పదహారేళ్ళు కూడా వెళ్లలేదు. పాదం పసివాడు, అప్పుడే ఏంపెళ్ళి విచిత్రం కాకపోతే' అని ఇంతకుముందు ఆలోచించిన వాడైతేగా? నిజానికి వేంకటేశ్వర్లు పదహారేళ్ల వాడైతేగా!

ఇందు మూలంగా రామచంద్రయ్య గారికి తెలిసొచ్చిందేమిటంటే, తనకొడుకు ఏదో చెడు మార్గానపడి తనను ధిక్కరించటానికి యత్నిస్తున్నాడని.

అంతటితో రామచంద్రయ్యగారు వూరుకోలేదు. కొడుకు బడికి పోకపోతే పంతుల్ని పిలిపించి చెవిపట్టుకొని తీసుకెళ్ళమని దగ్గరుండి పంపిన రామచంద్రయ్యగారు, సినిమాలుచూస్తే బీడీలు త్రాగితే, నాటకాలు ఆడితే పిల్లలు చెడిపోతారనే దృఢనమ్మకంతోటి, కొడుకును కట్టుదిట్టం చేసిన రామచంద్రయ్యగారు- ఇవాళ కొడుకు చెడిపోతున్నాడంటే, మెదలకండా చేతులు కట్టుకొని చూస్తూ వూరుకుంటారా?

వెంకటేశ్వర్లుకి సన్నిహితంగా వుండే వాళ్ల తల్లిదండ్రులచేత భయపెట్టించి, తన కొడుకును గురించి ప్రస్తావన లాగాడు. వాళ్లు వెంకటేశ్వర్లును గురించి చాటుగా చెప్పటానికి దడవలేదు. వారానికి రెండుమూడు రాత్రులు సరీగ్గా ఇంటికి రానికారణం కూడా ఇదేనని రామచంద్రయ్యగారు తేలిగ్గా వూహించగలిగారు.

అయితే, రామచంద్రయ్యగారు వీటిని పూర్తిగా విశ్వసించలేరు. ఆయనగారు దేనినీ కళ్ళతో చూస్తేతప్ప నమ్మేరకం కాదుగాబట్టి, వెంకటేశ్వర్లు చేసే దారుణం తన కళ్ళతో చూడాలని అనుకొన్నాడు.

రాత్రి యేడుగంటలకి యింటికి వొచ్చి తల్లి మీద ధూమ్-ధామ్ చేస్తున్నాడు త్వరగా అన్నంపెట్టమని, అవతల చేయవలసిన పనులు ఎన్నో మిగిలిపోతున్నట్టు, వెంకటేశ్వర్లు. ఇదంతా వసారాలో చుట్ట కాలుస్తున్న రామచంద్రయ్యగారు విన్నారు. వీడు ఇవాళ దానింటికి వెళతాడు. అక్కడ పట్టుకొని తెల్లవారనాలుగు చీవాట్లువేసి, దారిలోకి తెద్దాం' అని ఆలోచించిన రామచంద్రయ్యగారు, వెంకటేశ్వర్లు అన్నం తిన్నాక అతనివెంటే బయలుదేరారు. మ్యునిసిపల్ లైట్ల వెలుతుర్లను తప్పించుకుంటూ, చీకట్లోబడి పరుగులిడుతూ పోయి, పోయి; సందుల్లోగుండా, చీకటోగుండా మెరక

వీధికెళ్ళాడు వెంకటేశ్వర్లు. రామచంద్రయ్య గారు రొప్పుతూ, వెధవది ఈ శ్రమంతా దేనికి ఎవరి బాగుకోసం? ఎవరు ఎలాపోతే తనకేం? అనుకొంటూ, చీదరించుకొంటూ, విసుక్కొంటూ నడుస్తున్నారు.

పాడుబడ్డ పెంకుటింటి దగ్గర ఆగాడు వెంకటేశ్వర్లు. ఎవరో పడుతూ లేస్తూ వస్తూంటే, ఆగాడు వెంకటేశ్వర్లు. తీరా దగ్గరకు వచ్చి చూస్తే తన తండ్రే. గట్టిగా కళ్లు మూసుకొని, పెంకుటింట్లోకి పరుగెత్తాడు.

రామచంద్రయ్యగారు వెంటనే ఇంటికొచ్చేశారు. అది పచ్చి భోగంకొంపని ఇదివరకే తెలుసు రామచంద్రయ్యగారికి. అందరూ అనుకొంటూనే వుంటారు. ఆ యింట్లోకి వొచ్చిన చాలామంది పురుషులు చెడిపోయారు. ఆస్తులు అమ్మారు. పెళ్ళాలకు అన్నాలు పెట్టలేదు. చుట్టాలని ఆదరించలేదు. పొలాల్ని నాశనం చేసుకున్నారు. జీవితాల్ని ధ్వంసం చేసుకున్నారు. భవిష్యత్తుల్ని భస్మం చేసుకున్నారు. ఇదంతా ఆలోచించిన కొలదీ రామచంద్రయ్యగారిలో తన కొడుక్కి బుద్ధిచెప్పాలనే ఆవేశం ద్విగుణీకృత మవసాగింది.

* * *

పోతే, వెంకటేశ్వర్లు ఎప్పుడూ తండ్రిమాట వినకుండా పోడు. మంచి మార్గానికి రాకుండా పోడు. తనను తాను పరిశీలించుకున్నప్పుడు, మంచి వాళ్ళ జీవితాల్ని తన జీవితంతో పోల్చుకున్నప్పుడు-వెంకటేశ్వర్లు గొప్పవాడే అవుతాడు.

అవును, ఇవ్వాళ గుడ్డురూపంలోవున్న సీతాకోక చిలుక కొన్నాళ్ళకి, గొంగళి పురుగుగా మారి, పరమ అసహ్యంగానూ, చూడటానికి రోతగానూ వుండి, మరి కొన్నాళ్ళకి అదే సీతాకోక చిలుకగా మారి ఎంతో అందంగానూ, పేశలంగానూ వుండి మనల్నందర్నీ ఆకర్షిస్తుంది.

---

నాగరిక సంఘంలో

# శ్రామికుడు — వ్యవసాయకూలి

ఆత్మకూరి రంగనాథాచార్య

ప్రతి శ్రామికుడు తన వృత్తికి, ఉద్యోగానికి అనుకూలంగా సరిపడే జీవన సౌభాగ్యాన్ని పొందటానికి అవశ్యకమయిన వేతనాన్ని అందుకొనేటట్టు చూడటం ప్రభుత్వ ఆశయమై ఉండాలి. సామాన్యంగా శ్రామికుడు వేతనం కోసం బేరం చేసేటప్పుడు నష్టాన్నే పొందుతాడు. కారణం అతని పనితనాన్ని వ్యక్తినుండి వేరుచేయటం కష్టం. అదీకాక వ్యాపారస్థుల వలె అధికధరలు వచ్చేవరకు తన పనితనాన్ని అమ్మకుండా ఉన్నట్టయితే పస్తుండాలసి వస్తుంది. ఏరోజు పని చేయకపోతే ఆరోజు భుక్తి గడవటం కష్టం. అందుచే తనశ్రమకు నిపుణత్వానికి సరిపడే ప్రతిఫలాన్ని సంపాదించ లేకపోవటం సామాన్యం. కార్మిక సంఘాలు కొంతవరకు అతని ప్రతిఫలాన్ని అధికతరంచేసే ప్రయత్నాలకు ప్రోత్సాహమిస్తున్నాయి. పెట్టుబడిదారుల నుండి శ్రామికులను రక్షించడానికి కనీస వేతనాలను నిర్ణయించే ఒక శాసనాన్ని తయారు చేయవలసిన అవసరం గోచరిస్తుంది. ఏవృత్తిలో వేతనాలు మరీ తక్కువగా ఉండి, సమ్మిడిగా బేరంచేయటానికి సావకాశాలు లేకపోతాయో ఆ వృత్తులలో ఈలాంటి శాసనంయొక్క పశ్యకత మరీ ఎక్కువగా ఉంటుంది. కొన్ని పరిశ్రమలలో వేతనాలను క్రమబద్ధం చేయటం కోసం అనేక దేశాలలో శాసనాలున్నాయి. కనీస వేతనాలను నిర్ణయించేందుకు కార్మిక, పారిశ్రామిక ప్రతినిధులతో, కొంతమంది స్వతంత్రులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేయటంకోసం 1909 లో ఇంగ్లాండులో ఒకశాసనం చేయబడింది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాలుకూడా జాతీయ కనీస వేతనాన్ని శాసనరూపంలో నిర్ణయించినవి వేతనాలను పస్తు